పల్లవి :నీ చేప కళ్ళు చేప కళ్ళు గిచ్చుతున్నవే -నీ కోల కళ్ళు కోల కళ్ళు గుచ్చుతున్నవే

నా రెండు కళ్ళు రెండు కళ్ళు రెండు కళ్ళు మెచ్చుకున్నవే

నీ కాలి మువ్వ కాలి మువ్వ ఘల్లుమన్నదే -నీ కొంటె నవ్వు కొంటె నవ్వు అల్లుకున్నదే

నా చిట్టి గుండె చిట్టి గుండె చిట్టి గుండె జిల్లుమన్నదే

చూడకు చూడకు చూపుల మాటకు -చెంపల మైదానంలో

చీటికి మాటికి సిగ్గులు రేపకు -ఒంపుల పూల వనంలో

అట్టా ఓ ఊపిరి గాలై తాకావో నువ్వు -నన్నే ఓ మైనపు బొమ్మగా కరిగించేస్తావు

సూరీడే నువ్వు చురుక్కుమంది అణువణువూ || పల్లవి||

చరణం:మల్లెపూల వయ్యారమే -నిన్ను చూసి మందారమై

కందిపోయి నేడు ఎందుకిల్లా ఏ తీగ లాగావని

బంతిపూల సింగారమే -రంగు రంగు బంగారమై

చెంత చేరుకుంది చేతులారా నా జంట కావాలని

నీలో ఎడమవైపున చోటు నన్నే పిలిచింది

అదిరే కుడివైపున కన్ను ఆహా అంటుంది -జోడి కుదిరింది || పల్లవి||

చరణం:బుగ్గ చుక్క పెట్టాలిగా మ్ ..ముద్దు చుక్క పెట్టేయనా

యెప్పుడైతేనే నీ మనస్సు నా సొంతమయ్యిందిగా

పూల దండ మార్చాలిగా కౌగిలింత దండేయనా

ఎక్కడైతేనే రేపో మాపో కల్యాణమౌతుందిగా

అసలే ఇది అల్లరి ఈడు ఆగొద్దంటుంది

అవునా నువ్ ఆ మాటంటే నాకు బాగుంది -తోడే దొరికింది || పల్లవి||

www.telugulyrics.org



Contributed By: prabhudas musalikuppa